## తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా

# తీర్చిదిద్దడమే లక్ష్యం



9


ప్రజాజ్యోతి

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

ఆదివారం,మార్చి8,2026 | పేజీలు: 12


# సురక్షితమైన ఆదిలాబాద్ ని ర్మాణంలో భాగస్వాములు కావాలి

- వ్యాపార సంస్థల సంఘాలు స్వచ్ఛందంగా సిసిటీవీ కెమె రాల ఏర్పాటుకు ముందుకు రావాలి
- పట్టణం పూర్తిగా సీసీటీవీ ని ఘాలో ఉండేలా ఏర్పాటు కృ షి
- నేరాలు లేని ఆదిలాబాద్ ఏ ర్పాటు కృషి
- దొంగతనాలు, నేరాలు, ఘోరా లు, అఘాయిత్యాలు జరగ కుండా, జరిగిన వాటిని కను గొనేందుకు సీసీటీవీ కెమెరాల పాత్ర కీలకం
- సమిష్టి కృషితో అభివృద్ధి, రక్షి త, భద్రత కలిగినఆదిలాబాద్ సాధ్యం
- ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యు లచే సమావేశం
- పాల్గొన్న 27 వ్యాపార సము దాయాల సంఘాలు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్


2

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 7, (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ పట్టణాన్ని మరిం త సురక్షితంగా, నేరాల రహి తంగా మార్చేందుకు సిసిటీవీ కెమెరాల ఏర్పాటు అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. శని వారం ఆదిలాబాద్ పట్టణం లోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులచే పోలీసు ఎఆర్ హె డ్ క్వార్టర్స్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ స మావేశానికి పట్టణంలోని వివి ధ వ్యాపార సముదాయాలకు చెందిన 27 సంఘాల ప్రతిని ధులు హాజరయ్యారు. ఈ సం దర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ సురక్షితమైన ఆదిలా బాద్ నిర్మాణంలో వ్యాపార వర్గాలు కీలక పాత్ర పోషించా ల్సిన అవసరం ఉందన్నారు

## సీఎం రైతుబంధు పథకాన్ని అవహేళ చేసే మాట్లాడడం రైతు లను అవమానించడమే

రైతులకు సీఎం క్షమాపణ చెప్పాలి

మాజీ మంత్రి జోగు రామన్న


6

## విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంగా చదవి

# ఉన్నతంగా స్థిరపడాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 7, (ప్రజా జ్యోతి)**

విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం 'ప్రజా పా లన – ప్రగతి ప్రణాళిక'లో భా గంగా ఇంద్రవెల్లి మండలం లో ని ముత్నూర్ లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ అప్‌గ్రేడెడ్ రెసి డెన్షియల్ జూనియర్ బాలికల కళాశాలలో ఆర్ బి ఎస్ కె (రాష్ట్రీయ బాల స్వాస్థ్యకార్య క్రమం) ఉట్నూర్– బి టీమ్ ఆ ధ్వర్యంలో విద్యార్థినులకు ని ర్వహిస్తున్న వైద్య పరీక్షలను ఆయన స్వయంగా పర్యవేక్షిం చారు.


2

## మైనార్టీ ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

చెన్నూరులో మైనారిటీ ఫంక్షన్ హాల్ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన


8

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న - శ్రీకాంత్ సర్పంచ్




**నేరడిగొండ మర్చి 07(ప్రజాజ్యోతి)**

నేరడిగొండ మండలం లోని వడూర్ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా ఈ రోజు 2వ. రోజు వడూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల రైతు వేదిక, మరియు అంగన్వాడీ, కేంద్రంలో పరిసరాల పరిశుభ్రత మరియు మరుగుదొడ్ల పారిశుధ్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామ సర్పంచ్ ఆడెపు శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాన్ని అమలు చేయడమే కాకుండా ఈ అమలును అధ్యయనం చేసి ప్రజా సేవకులను ప్రజాసేవలో పనిచేయడానికి సిద్ధం చేసే విద్యా విభాగం కూడా ప్రజా పరిపాలన అని అన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ అడేపు శ్రీకాంత్, ఉప సర్పంచ్ ఎరడ్ల మమత, చంద్రశేఖర్,పంచాయితీ సెక్రటరీ సద్దాం, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

# సురక్షితమైన ఆదిలాబాద్ ని ర్మాణంలో భాగస్వాములు కా వాలి





ప్రతి వ్యాపార సంస్థ, దుకా ణం, మార్కెట్ ప్రాంతాల్లో సి సిటీవీ కెమెరాలు ఏర్పాటు చే యడం ద్వారా నేరాలను ముందుగానే నిరోధించడమే కాకుండా, ఏదైనా నేరం జరిగి నప్పుడు నిందితులను త్వర గా గుర్తించడానికి ఉపయోగ పడుతుందని తెలిపారు. ఆది లాబాద్ పట్టణాన్ని పూర్తిగా సి సిటీవీ నిఘా పరిధిలోకి తీసు కురావడం లక్ష్యం అని తెలిపా రు. ఇందుకు పోలీసు శాఖతో తాము స్వచ్ఛందంగా, ఇష్ట ప్ర కారం వ్యాపార సంస్థలు, ప్రజ లు అందరూ కలసికట్టుగా ప నిచేయాలని కోరారు. దొంగత నాలు, నేరాలు, ఘోరాలు, అ ఘాయిత్యాలు వంటి సంఘట నలను అరికట్టడంలో సిసిటీవీ కెమెరాల పాత్ర అత్యంత ము ఖ్యమని తెలిపారు. నగరంలో ని ముఖ్య కూడళ్లు, మార్కెట్ ప్రాంతాలు, వాణిజ్య సము దాయాలు, వీధులు, కాలనీ లలో సిసిటీవీ కెమెరాలు ఏ ర్పాటు చేయడం వల్ల పట్టణం మొత్తం నిరంతర నిఘాలో ఉండి ప్రజలకు భద్రత పెరుగు తుందని వివరించారు. అదే విధంగా వ్యాపార సంస్థల సం ఘాలు స్వచ్ఛందంగా ముందు కు వచ్చి తమ తమ ప్రాంతా ల్లో సిసిటీవీ కెమెరాల ఏర్పా టు చేపట్టాలని, వాటిని పోలీ సు కమాండ్ కంట్రోల్ సెంటర్ తో అనుసంధానం చేయడాని కి సహకరించాలని సూచించా రు. సమిష్టి కృషి, పరస్పర స హకారంతో అభివృద్ధి చెందిన, రక్షితమైన, భద్రత కలిగిన ఆ దిలాబాద్ పట్టణాన్ని నిర్మించ డం సాధ్యమవుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సమావే శంలో డీఎస్పీలు ఎల్ జీవన్ రె డ్డి, కమతం ఇంద్రవర్ధన్, పట్ట ణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, కర్రె స్వామి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్య క్షుడు దినేష్ మటోలియా, ప్రతినిధులు, పట్టణంలోని వివిధ వ్యాపార సంఘాల నాయకులు, రిజర్వాయిన్స్ ఇన్స్పెక్టర్లు, పోలీసు అధికారు లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై అధికారులకు అవగాహన




**సారంగాపూర్, మర్చి 07,ప్రజా జ్యోతి**

మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల స్థాయి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంపై ప్రత్యేక అధికారి బాలిగ్ అహ్మద్ అవగాహన కల్పించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చూడాలని అధికారులకు సూచించారు.క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను పటిష్టం చేసి, ప్రజల సమస్యలను సానుభూతితో విని సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టబడుతోందని తెలిపారు.ఈ సమావేశంలో తహశీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో లక్ష్మీ కాంతారావు, ఎంపీఓ అజీజ్ ఖాన్, ఎంఈఓ మహేందర్, ఏవో వికార్ అమ్మద్, ఆర్డబ్ల్యూఎస్ విష్ణుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



# విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంగా చదవి ఉన్నతంగా స్థి ర పడాలి











అనంతరం విద్యార్థిను లను ఉద్దేశించి కలెక్టర్ ప్రసంగి స్తూ విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలను చేరువ చేయడమే ఈ స్పెషలిస్ట్ హెల్త్ క్యాంప్‌ల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే వైద్యుల దృష్టికి తీసుకెళ్లి సరైన చికిత్స పొందా లని వివరించారు. విద్యార్థు లు ప్రణాళిక ప్రకారం చదివి ప దవతరగతిలో వంద శాతం ఉ త్తీర్ణత సాధించాలని సూచిం చారు. పరీక్షల సమయంలో మొబైల్ ఫోన్ లకు విద్యార్థు లు దూరంగా ఉండాలని, కష్ట పడి కాకుండా ఇష్టంతో చదవి ఉన్నత స్థాయిలో స్థిరపడాల న్నారు. అనంతరం కిచెన్, స్టో ర్ రూమ్ లను తనిఖీ చేసి రిజి స్టర్లలో వివరాలు ఎప్పటిక ప్పుడు నమోదు చేయాలన్నా రు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ ముచ్చ టించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధి కారి నరేందర్ రాథోడ్, అదన పు వైద్యారోగ్య అధికారి మనో హర్, కళాశాల సిబ్బంది,ఉపా ధ్యాయులు, విద్యార్థులు, స్పె షలిస్ట్ వైద్యుల బృందం, తది తరులు పాల్గొన్నారు.



# ప్రజలకు సైబర్ పట్ల అవగాహన తప్పనిసరి

**అమాయక ప్రజలు చైతన్యం గా ఉండాలి**

**డబ్బు పై అత్యాశ, ఉద్యోగం పై ఆసక్తితో, తక్కువ సమ యం లోను వస్తుందని ఆశలు చూపి సైబర్ నేరగాళ్ల మోసాలు**

**ఆర్థిక నేరం, సోషల్ మీడియా నేరం, యూపీఐ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఏపీకె ఫైల్స్, డిజిటల్ అరెస్ట్, ఏఐ మార్ఫింగ్, ఎలాం టి సైబర్ నేరాలకైన 1930 కి సంప్రదించాలి**

**కొత్తగా కరెంట్ అకౌంట్ తో మోసాలు వెలుగులోకి, నింది తుల అరెస్ట్**

**ఈవారం జిల్లాలో 8 సైబర్ ఫి ర్యాదుల స్వీకరణ**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 7, (ప్రజా జ్యోతి)**
దేశవ్యాప్తంగా రోజురోజుకు సరికొత్త రీతులలో సైబర్ నేర గాళ్లు ప్రజలను మోసగిస్తున్న సందర్భంలో, జిల్లా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా జిల్లా పోలీసులు దాని కి తగ్గట్టుగా ప్రజలలో అవగా హన కార్యక్రమాలు చేపడు తూ ప్రజలను చైతన్యపరచ డం జరుగుతుందని జిల్లా అ ఖిల్ మహాజన్ తెలియ జేశా రు. ఈవారం జిల్లా సైబర్ కా ర్యాలయానికి 8 ఫిర్యాదులు అందాయని తెలియజేశారు. సైబర్ నేరానికి గురైన వెంటనే ప్రజలు 1930 కి సంప్రదించా లి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు తమ ఫిర్యాదులను నమోదు చేయాలి. ఆర్థిక పర మైన నష్టాలు జరిగిన వెంటనే బాధితులు గ్రహించి, ఫిర్యాదు చేసిన ఎడల పోగొట్టుకున్న డ బ్బు బ్యాంకులలో ఆపి ఉంచే విధంగా చర్యలు జరుగుతా యని తెలిపారు. సైబర్ క్రైమ్ లో గోల్డెన్ హవర్ ముఖ్యమై నదని గంటలోపు ఫిర్యాదు చేసిన బాధితులకు పూర్తి న్యా యం జరిగే ఆస్కారం ఎక్కువ శాతం ఉన్నందున, మోసపో యినామని గ్రహించిన వెంటనే ఫిర్యాదులను త్వరగా నమో దు చేయాలని తెలిపారు. ప్ర స్తుతం సమాజంలో ఏఐ ఆధా రిత వీడియో కాల్స్ తో, కరెం ట్ అకౌంట్ తీసి ఇవ్వాలని ప్ర తినెల కొంత డబ్బులు చెల్లిస్తా మని ప్రజలను మోసం చేసి వారిని కేసుల బారిన పడేలా చేస్తూ ఉండడం, లాంటి ప్ర యత్నాలు జరుగుతున్నాయ ని వాటిపట్ల అప్రమత్తంగా ఉం డాలని సూచించారు. అదేవి ధంగా సైబర్ నేరాలలో ము ఖ్యంగా డబ్బు అవసరం ఉన్న వాళ్లకు సైబర్ నేరగాళ్లు లోన్ ఆశతో తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులను అందజే స్తామని మోసం చేసే ప్రయ త్నాలు జరుగుతాయని తెలి పారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకా శాలు కల్పిస్తాం డబ్బు చెల్లిం చాలి అంటూ మోసం చేసే ప్ర యత్నాలు జరుగుతాయని తెలిపారు. ఆన్లైన్ లో ఫేక్ కస్ట మర్ కేర్ నెంబర్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా మోసం చేసే ప్రయత్నాలు జరుగు తాయ న్నారు. వీటన్నింటి పట్ల అప్ర మత్తతో ఉండడం శ్రేయస్కర మని ప్రజలకు సూచనలు ఇ చ్చారు.

**ఆదిలాబాద్ జిల్లాలో నమోదై న పలు సైబర్ నేరాల వివరా లు సైబర్ నేరాల పద్ధతులు**

గతంలో ఒక పాత రెండు రూ పాయల నోటుకు 32 లక్షలు ఇస్తామని తలమడుగు చెంది న ఫేస్బుక్ లో చూసిన ప్రకట నతో సైబర్ నేరగాళ్ల చేతిలో దాదాపు 39000 వేల రూపా యలను మోసపోవడం జరి గింది. బజాజ్ ఫైనాన్స్ నుండి ఐదు లక్షల లోన్ మంజూరు అయింది, దానికి మీరు మొద ట 5,500 ప్రాసెసింగ్ ఫీస్, అం టూ విడతల వారీగా బాధితు ని వద్ద నుండి రూ 44,000 మోసం చేయడం జరిగింది. సోషల్ మీడియా ఇంస్టాగ్రామ్ నందు బట్టలు కొనుగోలు చేసి న యువతికి మోసమని గ్ర హించిన తర్వాత, కస్టమర్ కా ల్ కి ఫిర్యాదు చేయగా తన వి వరాలను తీసుకుని మోసపూ రితంగా తన అకౌంట్లో నుండి 13000 రూపాయలను తిర స్కరించడం జరిగింది. క్రెడిట్ కార్డు లిమిట్ ఇంక్రీజ్ చేస్తానని ఒక ఏపీకే అప్లికేషన్ ఫైల్ ద్వా రా వాట్సాప్ లో ఇన్స్టాల్ చే సుకున్నందుకు గాను తన క్రెడి ట్ కార్డ్ నుండి దాదాపు రూ 90 వేలను తస్కరించడం జరి గింది. ఉట్నూర్ కి చెందిన యువకుడు బెట్టింగ్ యాప్స్ ద్వారా 5000 రూపాయలను డిపాజిట్ చేయగా తిరిగి రాక పోవడంతో సైబర్ క్రైమ్ హె ల్ప్ లైన్ కు సంప్రదించడం జ రిగింది. బెట్టింగ్ యాప్స్ లో డ బ్బులు వేయవచ్చు కానీ తీ యరాదు అనే విషయాన్ని గు ర్తు పెట్టుకోవాలి అన్నారు.

# సర్పంచ్ లు గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి





**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 7, (ప్రజా జ్యోతి)**
గ్రామాభివృద్ధిలో భాగస్వాము లు కావాలనీ జిల్లా కలెక్టర్ రా జర్షిషా సర్పంచ్ లకు పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక డీ పీఆర్సి సమావేశ మందిరంలో నిర్వహించిన బోథ్, సోనాల, భీంపూర్, మావల మండలాల సర్పంచుల నాలుగో విడత శిక్షణా ముగింపు కార్యక్రమాని కి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ, శిక్ష ణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ గ్రామాల అభివృద్ధికి సర్పంచు లు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రజల ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామాన్ని ఆద. ర్శవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ముఖ్యంగా గ్రా మాల్లో ఎదురయ్యే త్రాగునీటి సమస్యలను తక్షణమే పరి ష్కరించాలని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అంటు వ్యాధులు ప్రబలకుండా చూ డాలని ఆదేశించారు. ప్రతి శు క్రవారం 'డ్రై డే' పాటించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చివేసి ప్రజల కు ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. గ్రామ పంచాయతీలకు వచ్చే నిధు లను సక్రమంగా వినియోగిం చుకుంటూ అభివృద్ధి పనుల ను వేగవంతం చేయాలని స ర్పంచులకు కలెక్టర్ దిశానిర్దే శం చేశారు. ఈ శిక్షణ కార్యక్ర మంలో జిల్లా పంచాయతీ అ ధికారి రమేష్, డివిజనల్ పం చాయతీ అధికారి ఫణీందర్ రావు, బోథ్ ఎంపీడీఓ రమేష్, మాస్టర్ ట్రైనర్లు మహేష్, నా లుగు మండలాల సర్పంచు లు, తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడిని వీడి పరీక్షలకు సిద్ధం కావాలి



జిల్లా కలెక్టర్ రాజర్షి షా





ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 7, (ప్రజా జ్యోతి)

పదవ తరగతి పరీక్షలు వి ద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన మైలురాయి అని, విద్యార్థులంతా ఎలాంటి ఒత్తి డికి లోనుకాకుండా ఆత్మ వి శ్వాసంతో పరీక్షలకు సిద్ధం కా వాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. శని వా రం ప్రజా పాలన – ప్రగతి ప్రణా ళికలో భాగంగా స్థానిక సరస్వ తి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శిం చి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 'లక్ష్యం' కరదీపికను ఆవిష్కరించడం తో పాటు, 'ఆల్ ఇన్ వన్' స్టడీ మెటీరియల్ పుస్తకాలను పం పిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత ఏడాది పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించి, ట్రిపుల్ ఐటీ సీట్లను కూడా దక్కించు కోవడం అభినంద నీయమ న్నారు. భవిష్యత్తులో సివిల్ సర్వీసెస్, డాక్టర్, ఇంజనీర్ వంటి ఉన్నత లక్ష్యాలను చే రుకోవడానికి పదవ తరగతి ఫలితాలే పునాది అని, విద్యా ర్థుల కోసం ఉదయం, సాయం త్రం ప్రత్యేక తరగతులు నిర్వ హిస్తున్నామని అన్నారు. చ దువును కష్టంగా కాకుండా ఇ ష్టపడి చదవాలని సూచించా రు. ఏదైనా సందేహాలు ఉంటే తోటి స్నేహితులు లేదా ఉపా ధ్యాయుల ద్వారా వెంటనే ని వృత్తి చేసుకోవాలని, పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడి ఉంటే 'టెలీ మానస్' హెల్ప్‌లై న్ నంబర్ ద్వారా సహాయం పొందవచ్చని తెలిపారు. పరీ క్షల మధ్య గ్యాప్ ఉన్న సమ యంలో విద్యార్థులకు అందు బాటులో ఉండి సందేహాలను తీర్చాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అవసరమైతే ఇ తర పాఠశాలల సబ్జెక్టు నిపు ణులను విద్యార్థులకు అందు బాటులో ఉంచుతామని హా మీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్, ఇంచార్జి డిఈఓ రాజేశ్వర్, డిసిఈబి సెక్రటరీ గజేందర్, సెక్టోరల్ అ ధికారులు లక్ష్మణ్, అజయ్, పాఠశాల ప్రధానోపాధ్యాయు లు, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు కేసీఆర్ కళ్యాణ లక్ష్మి ఒక వరం



**ప్రతీ గడపలో కేసీఆర్ ప్రారం భించిన పథకాలు**

**కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కుల పంపిణీ లో**

**ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

బజార్ హత్నూర్, మార్చి 7, (ప్రజా జ్యోతి)

పేదింటి ఆడబిడ్డల కు కెసిఆర్ కళ్యాణ లక్ష్మీ పథకం ఒకవరం అని, ప్రతీ గడప లో కెసిఆర్ ప్రారంభించిన పథకాలే ఉన్నా యని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బజార్ హ త్నూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన బజార్ హత్నూర్ మండల చెక్కుల పంపిణీ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ హాజర య్యారు. ఈ సందర్భంగా మం డలంలోని ఆయా గ్రామాలకు చెందిన 61 మంది లబ్ధిదారు లకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అ నిల్ జాదవ్ మాట్లాడుతూ ప్ర తీ గడపలో కేసీఆర్ ప్రారంభిం చిన పథకం ఉందని అన్నారు. అడగకపోయిన, హామీ ఇవ్వ కపోయిన కేసీఆర్ తెలంగాణ ప్రజల పట్ల ఆలోచించి పథకా లను ప్రారంభించారని అన్నా రు. ఈ కార్యక్రమంలో వివిధ సర్పంచులు కార్యకర్తలు నా యకులు అభిమానులు తది తరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినో త్సవ వేడుకల సందర్భంగా క్రీడా పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 7, (ప్రజా జ్యోతి)







రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేర కు 99 రోజుల 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మహిళా దినోత్సవ వేడుకల ను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. అంతర్జా తీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో మహిళా ఉద్యో గుల కోసం నిర్వహించిన వి విధ క్రీడా పోటీలను మున్సిప ల్ చైర్ పర్సన్ బండారి అనూ ష తో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ అంతర్జాతీయ మహి ళా దినోత్సవ వేడుకలలో భా గంగా మహిళా ఉద్యోగాలకు రన్నింగ్ రేస్, మ్యూజికల్ చై ర్స్, లెమన్ అండ్ స్పూన్ వం టి వివిధ రకాల క్రీడలను పో టీలు నిర్వహించడం జరుగు తుందని, విద్యాశాఖ, మెప్మా, మహిళా శిశు సంక్షేమ శాఖ, వివిధ విభాగాల నుంచి మ హిళా ఉద్యోగులు పాల్గొనడం అభినందనీయమన్నారు. ఎం డ తీవ్రతను దృష్టిలో ఉంచు కుని స్టేడియం వద్ద మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయ డం జరిగిందన్నారు. ఈ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచి న మహిళా దినోత్సవ సంద ర్భంగా నిర్వహించే వేడుకల్లో బహుమతులు అందజేస్తామ ని వివరించారు. అనంతరం సీఎం కప్ పోటీలలో గెలుపొం దిన విజేతలను కలెక్టర్ ము న్సిపల్ చైర్‌పర్సన్ మెడల్స్ తో సత్కరించారు. ఈ పోటీల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ మ హిళా ఉద్యోగులతో కలిసి వి విధ క్రీడల్లో పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. ఈ కా ర్యక్రమంలో జిల్లా సంక్షేమ అ ధికారి మిల్కా, మున్సిపల్ కమిషనర్ రాజు, డి. వై. ఎస్. ఓ. శ్రీనివాస్, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, వార్డ్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, మహిళా సిబ్బంది పాల్గొన్నా రు.

# కల్వర్టు నిర్మాణానికి భూమి పూజ



సిరికొండ, మార్చి 7, (ప్రజా జ్యోతి)

సిరికొండ మండల కేంద్రంలో 3, 4 వార్డులకు వాహనాలు కానీ మనుషులు గాని వెళ్లడా నికి మధ్యలో ఉన్న డ్రైనేజ్ పై కల్వర్టు లేకపోవడం వల్ల ప్రజ లు గత కొన్ని సంవత్సరాల నుంచి ఇబ్బందులు పడుతు న్నారు. ఈ విషయం తెలుసు కున్న సిరికొండ సర్పంచ్ వెంట నే దానిని పూర్తి చేయాలని నిశ్చయించి శనివారం కల్వర్టు నిర్మాణంలో భాగంగా భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమం లో వార్డ్ మెంబర్లు, గ్రామస్తు లు వార్డుకు సంబంధించిన నా యకులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్లు,సర్పంచులకు కంది శ్రీనివాస రెడ్డి ఆత్మీయ సత్కారం









### కార్యక్ర మానికి హాజరైన పార్టీ శ్రేణులు ప్రజా ప్రతినిధులను శాలువా లతో సత్కారం

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 7,( ప్రజా జ్యోతి)**

తనను నమ్ముకున్న నాయకు లు కార్యకర్తలను ఎల్లవేళలా కంటికి రెప్పలా కాపాడు కుం టానని ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం తన క్యాం పు కార్యాలయంలో ఇటీవలి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజే తలైన కౌన్సిలర్లు, సర్పంచుల ఆత్మీయ సత్కార కార్యక్రమా నికి ఆయన హాజరయ్యారు. అందరినీ పేరుపేరునా పలక రిస్తూ వారితో తనకున్న అను బంధాన్ని గుర్తు చేసుకుంటూ ఎన్నికల్లో టికెట్ దగ్గరనుండి గెలుపు వరకు జరిగిన విష యాలను పంచుకున్నారు. అందరినీ శాలువాలతో స త్కరించి అభినందనలు తెలి యజేశారు. డబ్బు ఒక్కటే ప్రధానం కాదని అన్ని విషయా లలో ధనం సమస్యలను పరి ష్కరించలేదన్నారు. తాను డ బ్బు కోసం రాజకీయాల్లోకి రా లేదని, ఆదిలాబాద్ ప్రజలకు సేవ చేసేందుకే వచ్చానని స్ప ష్టం చేశారు. బేల మండల కేం ద్రంలో తన స్వంత స్థలం లో పార్టీ ఆఫీస్ నిర్మిస్తున్నట్టు చె ప్పారు. మున్సిపల్ వార్డుల్లో , గ్రామ పంచాయతీలలో ప్రజ లు ఎంతో నమ్మకంగా మీ అం దరికి ఓటు వేసి గెలిపించారని అందరికి అందుబాటులో ఉం టూ ప్రజా సమస్యలు పరిష్క రిస్తూ వారు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేయాలని సూచించారు. మున్సిపల్ చైర్ పర్సన్ ,కౌన్సిలర్లు వార్డుల అభివృద్ధికి , సర్పంచ్ ఉప స ర్పంచ్ లు గ్రామాల ప్రగతికి బాటలు వేయాలన్నారు. అ న్ని వేళలా తాను అండగా ఉంటానన్నారు. ఏ అవసర మొచ్చినా కంది శ్రీనన్న ఉన్నా డన్న విషయం గుర్తుంచుకోవా లన్నారు. అందరం కలసి అభి వృద్ధికి పాటు పడదామని సూ చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండా రి అనూష, కౌన్సిలర్లు , మం చాల సరిత , బూర్ల నర్మద, తుమ్మల అన్నపూర్ణ, ఇజ్జగిరి సంజయ్,సయ్యద్ జీషాన్ అలీ, గజ్జల విజయ,షేక్ హీ నా సబీన్, రుహీనా ఫాతిమా, మహబూబ్ , నగ్మా సిద్దిఖీ, మి టాపూరే శాలిని, సాయి చర ణ్ గౌడ్,స్వాతి కాంబ్లే, సర్పం చులు నియోజకవర్గంలోని పలు గ్రామాల సర్పంచులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రహారీ గోడ నిర్మాణా నికి భూమి పూజ

**ఇచ్చోడ, మార్చి 7, (ప్రజా జ్యోతి)**

ఇచ్చోడ మండలం దుబార్ పేట్ గ్రామంలో శనివారం ప్రా థమిక పాఠశాల ప్రహారీ గోడ నిర్మాణా నికి భూమి పూజ చే సి పనులు ప్రారంభించారు. దుబార్ పేట్ గ్రామ పంచాయ తీ సర్పంచ్ కాత్లే ప్రవీణ విట్టల్ అడెగజేందర్, కళ్లెం నారాయ ణ్ రెడ్డి, కొమురం కోటేశ్వర్, వి శ్వనాథ్, పురషోతంరెడ్డి లు ఉన్నారు.



## రైతు భరోసానిధులు వెంటనే విడుదల చేయాలి

### రైతుల నుంచి సంతకాల సేకరణ ఉద్యమం మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 7, (ప్రజా జ్యోతి)**

అన్నదాతలకు ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం రైతు భరో సా నిధులను వెంటనే విడుద ల చేయాలని మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న డిమాండ్ చేశా రు. రైతు భరోసా నిధుల విడు దలకై రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తి డి తీసుకురావడం కోసం శని వారం నుండి ఆయన రైతుల సంతకాల సేకరణ ఉద్యమం ప్రారంభించారు. ఆదిలాబాద్ మండలం అంకోలి గ్రామం నుండి సంతకాల సేకరణ చేప ట్టినున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా రైతుల నుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభు త్వ వైఫల్యాలను గ్రామాల్లో వి వరిస్తూ సంతకాల సేకరణ చే పడుతున్నామని అన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండ లం నుండి సంతకాల సేకరణ ప్రారంభ మయిందని వెల్లడిం చారు. ఈ సందర్భంగా మా జీ మంత్రి జోగు రామన్న మా ట్లాడుతూ ఈనెల 16వ తేదీ నుండి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వం రైతు భరోసా నిధు లు విడుదల చేయాలన్న డి మాండ్ తో సంతకాల సేకరణ చేపడుతున్నట్లు తెలిపారు. ఆ దిలాబాద్ నియోజకవర్గం లో నే దాదాపు అరవై వేలకు పైగా రైతులు వ్యవసాయంపై ఆధా రపడి జీవిస్తున్నారని, వాతా వరణ పరిస్థితులకు తోడు ప్ర భుత్వ నిర్లక్ష్యం కారణంగా తీ వ్ర ఇబ్బందులు పడుతున్నార ని అన్నారు. పెట్టుబడి సహా యం అందకపోవడంతో అధిక వడ్డీలకు డబ్బులు తెస్తూ నష్ట పోతున్నారని పేర్కొన్నారు. ఈ విషయమై చేపడుతున్న సం తకాల సేకరణకు రైతులు స హకరిస్తున్నారని అన్నారు. రై తులకు భరోసాగా బి ఆర్ ఎ స్ పార్టీ చేపట్టిన సంతకాల సే కరణలో రైతులకు అండగా నిలుస్తామన్నారు. మరోసారి రైతు ఉద్యమాన్ని చేపట్టి రైతు ల పక్షాన పోరాడుతామని హె చ్చరించారు. రైతుబంధు పై సంతకాల సేకరణను విజ య వంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రౌత్ మనో హర్, ఇజ్జగిరి నారాయణ, మె ట్టు ప్రహ్లాద్, కుమ్ర రాజు, లిం గా రెడ్డి, దాసరి రమేష్,బట్టు స తీష్,సెవ్వ జగదీష్, గంద్రత్ రమేష్, సతీష్ పవర్, విప్పిన్, భోజన్న,తదితరులు పాల్గొ న్నారు.

# ముగిసిన రెండవ విడత శిక్షణ తరగతులు

**సారంగాపూర్, మర్చి 07,ప్రజా జ్యోతి**

ఉప సర్పంచులు, వార్డు సభ్యుల కోసం నిర్వహించిన రెండవ విడత శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. ఈ శిక్షణలో 15 గ్రామ పంచాయతీలకు చెందిన 140 మంది వార్డు సభ్యులు పాల్గొన్నారు. వారికి విధులు, బాధ్యతలు, పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో సోమవారం ప్రారంభమైన,ఈ శిక్షణా కార్యక్రమం వారం రోజుల పాటు కొనసాగింది. వార్డు సభ్యులకు వారి బాధ్యతలను, చట్టపరమైన అంశాలను వివరించరు. మండల పంచాయతీ అధికారి అజిత్ ఖాన్ మాట్లాడుతూ, పంచాయతీరాజ్ చట్టంపై వార్డు సభ్యులకు సమగ్ర అవగాహన కల్పించామని తెలిపారు. శిక్షణ అనంతరం పాల్గొన్న వారికి ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ లింబాద్రి, శిక్షణ ట్రైనర్లు కైలాస్, హరీష్, కంప్యూటర్ ఆపరేటర్ దినేష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వం రైతుకు అండ






## రాయితీ పై యంత్రాల పంపిణీ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్.

**ఖానాపూర్ మార్చ్ 7 (ప్రజా జ్యోతి )**

ప్రజా ప్రభుత్వం రైతాంగానికి అండగా ఉంటుందని శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు

మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖఅధికారులు ఆధ్వర్యంలో వ్యవసాయాయంత్రీకరణ పథకం రాయితీపై యంత్రాల పంపిణీ శనివారం చేశారు నియోజకవర్గంలోని నాలుగు మండలాలకి,ఖానాపూర్, కడెం, దాస్తురాబాద్,పెంబి, 41 మంది లబ్ధిదారులకు,పత్రములు,వ్యవసాయ యాత్రికరణ పథకం ద్వారా వ్యవసాయం యంత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడు రాష్ట్ర ప్రభుత్వం, రైతు అని,వ్యవసాయ రంగంలో ప్రస్తుతం టెక్నాలజీకి సంబంధించిన యంత్రాలను ఉపయోగించి రైతులు వ్యవసాయం చేయడం జరుగుతుందని . వారికి ప్రభుత్వం తరఫున సబ్సిడీ లో వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా అర్హులైన రైతులకు సబ్సిడీ ద్వారా అందజేయడం జరుగుతుందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతుల అభ్యున్నత కు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రైతులకు వ్యవసాయ ఉచితంగా విద్యుత్ అందజేస్తూ రైతులకు సబ్సిడీ ద్వారావ్యవసాయ పనిముట్లను అందజేయడంతో రైతులు మంచి పంటలను పండించి రైతులకు మంచి గిట్టుబాటు ధర వచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగేలా భూషణ్, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, అసిస్టెంట్ అగ్రికల్చర్ అధికారి సుజాత,ఎ వో నవీన్,ఉబెర్ అధ్యక్షులు దోనికేని దయానంద్, కౌన్సిలర్ నిమ్మల రమేష్,కౌన్సిలర్ రాజురా సత్యం,,కౌన్సిలర్ గౌర్రె తిరుమల గంగాధర్,కౌన్సిలర్ సాజిదా బేగం జమ్మల్,మాజీ మున్సిపల్ చైర్మెన్ అంకం రాజేందేర్,నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# సోమవారం ఖానాపూర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 5కే రన్ విజయవంతం చేయాలి

## మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ పిలుపు

**ఖానాపూర్ మార్చ్ 7(ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మార్చు తొమ్మిది సోమవారం ఉదయం 6:00 గంటలకు జరిగే ఫైవ్ కిరణ్ విజయవంతం చేయాలని ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ప్రకటనలో పిలుపునిచ్చారు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి కొమరం భీమ్ చౌరస్తా వరకు మల్లీ రిటర్న్ గవర్నమెంట్ కాలేజ్ వరకు 5 ఖ రన్ మున్సిపాలిటీ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాం మన్నారు కార్యక్రమంలో యువత,ప్రజా ప్రతినిధులు, నాయకులు ఖానాపూర్ పట్టణ ప్రజలు మహిళలు విద్యార్థులు ప్రతి ఒక్కరు 5 ఖ రన్ కి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సుందర్ సింగ్ ప్రకటనలో అన్నారు



# సీఎం రైతుబంధు పథకాన్ని అ వహేళ చేసే మాట్లాడడం రైతు లను అవమానించడమే

**ఆదిలాబాద్ బ్యూరో, మార్చి 7, (ప్రజా జ్యోతి)**



సీఎం రేవంత్ రెడ్డి రైతు బంధు పథకాన్ని చెత్త పథకమని అవ హేళన చేసేవిధంగా మాట్లాడు తూ రైతులను అవ మానపరి చారని మాజీ మంత్రి జోగు రా మన్న మండిపడ్డారు. తక్షణం సీఎం రేవంత్ రెడ్డి రైతులకు క్ష మాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ పెట్టిన పథకా నికి రైతు పేరు పెట్టామే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకుల పేర్లు పెట్టలేమని విమర్శించారు. శనివారం అ దిలాబాద్ రూరల్ మండలం అంకోలి గ్రామం నుండి సంత కాల సేకరణ కార్యక్రమాన్ని ప్రా రంభించారు.గ్రామం, అసెంబ్లీ సమావేశాల్లో రైతు బందు వి డుదల చేయాలని మాజీ మం త్రి జోగు రామన్న డిమాండ్ చేస్తూ రైతుల పక్షాన మరో పోరుబాట కార్యక్రమాన్ని చేప ట్టారు. అదిలాబాద్ రూరల్ మండలం అంకోలి గ్రామంలో రైతుల వద్ద నుండి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టా రు. ప్రతి రైతు కుటుంబానికి న్యాయం జరిగేలా రైతు బం దుతో పాటు కౌలు రైతుకు ప ట్టేదారకు రావలసిన రైతుబం ధు, ప్రతి పంటకు 500 బోనస్ రాష్ట్ర ప్రభుత్వం అందించాల ని ప్రకటించిన డిమాండ్లను పూర్తి చేసేంతవరకు రైతుల పక్షాన పోరాడుతామన్నారు. అదిలాబాద్ అంకోలి నుండి ప్రారంభించిన ఈ సంతకాల సేకరణ జిల్లా వ్యాప్తంగా విస్త రిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం మోసపూరిత హామీలతో రైతులను కోలుకోలేని దెబ్బ కొట్టిందని అన్నారు. గత బి ఆ ర్ఎస్ ప్రభుత్వం లో కేసీఆర్ రై తులకు ఆర్థికంగా అండగా ఉంటూ రైతులను ప్రోత్సహిం చడం జరిగిందన్నారు. ఈ కాం గ్రెస్ ప్రభుత్వం మోస పూరిత హామీలతో ప్రతి రైతు కుటుం బాన్ని మోసం చేసి రైతు కు టుంబాలను ఆర్థిక ఇబ్బందు ల్లోకి నెట్టిందని అన్నారు. రైతు లు నేడు ఆత్మహత్యలకు పా ల్పడుతూ రైతు కుటుంబా లను అంధకారంలో నెలకొంద ని, ప్రభుత్వమే రైతుల ప్రీమి యం చెల్లిస్తామని చెప్పి ఇప్ప టికీ నయా పైసా కూడా చెల్లిం చకపోవడం రైతులు తీవ్ర అస హనం వ్యక్తం చేస్తున్నారన్నా రు. రైతుబంధు పథకం పదే ళ్లుగా రైతు కుటుంబానికి అం డగా ఉంటే, ఈ సీఎం రేవంత్ రెడ్డి రైతు బంధు పథకాన్ని చె త్త పథకమని అవహేళన చేసే మాట్లాడుతూ రైతులను అవ మానపరిచారని జోగు రామ న్న మండిపడ్డారు. తక్షణం సీ ఎం రేవంత్ రెడ్డి రైతులకు క్ష మాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు గుర్తు వస్తేనే రైతులకు రైతు భరోసా అం టూ రైతులను మభ్యపెట్టడం తగదన్నారు. పంటల కొనుగో ళ్ల లో రైతులకు అనేక షరతు లను విధిస్తూ రైతు కుటుంబా లకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుంది అన్నారు. రైతుల ఎదుర్కొం టున్న ఇబ్బందుల పట్ల బి ఆర్ ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటూ రైతుల పక్షాన పోరా డుతామని జోగు రామన్న పే ర్కొన్నారు. రైతులు అధర్యప డవద్దని, రైతు కుటుంబాలు భరోసాను నింపుతూ ఈ సం తకాల సేకరణతో గవర్నర్ ను కలిసి రైతులు ఎదుర్కొంటు న్న ఇబ్బందులను వివరిస్తామ న్నారు.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి మండల ప్రతేక అధికారి

**సారంగాపూర్,మర్చి 07,ప్రజా జ్యోతి**

జామ్ గ్రామ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మండల ప్రత్యేక అధికారి బాలిగ్ అహ్మద్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు.మండల ప్రత్యేక అధికారి బాలిగ్ అహ్మద్, మండల స్థాయి అధికారులతో కలిసి విద్యాలయంలోని వసతి గృహాన్ని సందర్శించి. విద్యార్థినుల హాజరు రిజిస్టర్, స్టోర్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. భోజనానికి ఉపయోగించే సన్న బియ్యం, పప్పులు, నూనె వంటి వస్తువుల నాణ్యతను స్వయంగా పరిశీలించి, అన్నం రుచి చూశారు.భోజనం తయారు చేసే సమయంలో పరిశుభ్రత పాటించాలని, ఆహార నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా నాణ్యమైన ఆహారం,మెనూ ప్రకారం అన్ని రకాల వంటకాలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీకాంతారావు, తహశీల్దార్ సంధ్యారాణి, ఎంఈఓ మహేందర్, పంచాయతీ కార్యదర్శి నరేష్ కుమార్ పాల్గొన్నారు.



## శ్రీరాంపూర్ ఏరియా సిహెచ్‌పి లో నూతన పిట్ సెక్రటరీ జిల్లాల రవికి ఘన సన్మానం



**మంచిర్యాల, 7, మార్చి ( ప్రజా జ్యోతి):**

మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా సిహెచ్‌పి లో నూతనంగా ఏఐటీయూసీ పిట్ సెక్రటరీగా ఎన్నికైన జిల్లాల రవి ని శ్రీరాంపూర్ బ్రాంచ్ మినిస్ట్రీయల్ వింగ్ తరపున ఘనంగా శనివారం సన్మానించారు.ఈ సందర్భం గా జిల్లాల రవి మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారంలో, ఉద్యోగస్తుల సంక్షేమంలో ఎల్లవేళలా ముందుండి పనిచేస్తూ యూనియన్‌ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే యూనియన్ ఆర్గనైజేషన్‌ను మరింత శక్తివంతంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా మినిస్ట్రీయల్ వింగ్ ఇంచార్జ్, జీఎం కమిటీ చర్చల ప్రతినిధి బద్రి బుచ్చయ్య, ఇంటర్నల్ ఆడిట్ పిట్ సెక్రటరీలు రాజు, రాజశేఖర్, సిహెచ్‌పి మినిస్ట్రీయల్ వింగ్ సభ్యులు రాకేష్, సురేష్, కిరణ్, అలాగే యాక్టింగ్ పి.ఏ శ్రీరాములు శ్రీనివాస్ పాల్గొని పిట్ సెక్రటరీ జిల్లాల రవిని ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది

## ఐసీటీలకు ఐటీడీఏ ద్వారా వేతనాలు చెల్లించాలి

### ఏటిడిఓ సురేష్‌కు వినతి



**మంచిర్యాల, 7,మార్చి (ప్రజా జ్యోతి):**

జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఐసీటీలకు ఐటీడీఏ ద్వారా సకాలంలో వేతనాలు చెల్లించాలని సిఐటియు మంచిర్యాల జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏటిడిఓ సురేష్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించేందుకు క్వాలిటెక్ సంస్థ ద్వారా ఐసీటీలను నియమించారని, అయితే వారికి ప్రతి నెలా జీతాలు సకాలంలో చెల్లించక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని, జీతాలు ఆలస్యంగా రావడం వల్ల కుటుంబ పోషణ, పిల్లల చదువులు, ఇంటి అద్దెల చెల్లింపులలో అనేక సమస్యలు తలెత్తుతున్నా యన్నారు. అందువల్ల ఐటీడీఏ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రతి నెలా వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఐసీటీలకు ఐడి కార్డులు కూడా జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో మాధవి, అశ్విని, భారతి, నవ్య, సుజాత, పల్లవి, సురేందర్, సుధా తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షుల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

**ఆసిఫాబాద్, టౌన్**

**మార్చి 7:ప్రజా జ్యోతి**

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుల నియామకం మరియు మండల కార్యవర్గాల ఏర్పాటు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని పార్టీ నాయకత్వం నిర్ణయించింది. ఇటీవల ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్‌లతో జరిగిన జిల్లా అధ్యక్షుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

ఈ మేరకు మార్చి 13వ తేదీ లోపు మండల అధ్యక్షుల నియామకాన్ని పూర్తి చేయాలని, మార్చి 23వ తేదీ లోపు మండల కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మండల కేంద్రాల్లో సమావేశాలు నిర్వహించి ఆశావహుల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నారు.

మార్చి 8న దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కెరమెరి మండలంలో మధ్యాహ్నం 12 గంటలకు, జైనూర్ మండలంలో మధ్యాహ్నం 2 గంటలకు, సిర్పూర్ (యు) మండలంలో సాయంత్రం 4 గంటలకు, లింగాపూర్ మండలంలో సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్నారు.

అలాగే మార్చి 9న వాంకిడి మండలంలో ఉదయం 11 గంటలకు, రెబ్బెన మండలంలో మధ్యాహ్నం 1 గంటకు, తిర్యాణి మండలంలో మధ్యాహ్నం 3 గంటలకు, ఆసిఫాబాద్ పట్టణం మరియు ఆసిఫాబాద్ రూరల్‌లో సాయంత్రం 5 గంటలకు దరఖాస్తులు స్వీకరిస్తారు.

ఈ కార్యక్రమం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ కార్యాలయం ఆధ్వర్యంలో జరుగుతుందని పార్టీ వర్గాలు తెలిపాయి.



## బీసీ యాక్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్ష

**మంచిర్యాల, మార్చి 7 (ప్రజా జ్యోతి):**

మంచిర్యాల పట్టణంలోని గాంధీ పార్క్‌లో శనివారం జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బీసీల సామాజిక రక్షణ, భద్రత కోసం ప్రత్యేకంగా బీసీ యాక్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ వర్గాలకు చెందిన అనేక కులాలు ఇప్పటికీ కుల వివక్షకు గురవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా సంచార జాతులు, అర్ధ సంచార జాతులకు చెందిన కుటుంబాలు గ్రామాలకు దూరంగా జీవనం సాగించాల్సిన పరిస్థితులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు గడిచినా బీసీలపై వివక్ష పూర్తిగా తొలగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే రాష్ట్రంలో అనేక సందర్భాల్లో బీసీ మహిళలు అత్యాచారాలు, హత్యలకు గురైన ఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో బీసీ కులాలను సామాజికంగా వెలివేసిన సంఘటనలు కూడా ఉన్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో బీసీల సామాజిక రక్షణకు ప్రత్యేక చట్టం అయిన బీసీ యాక్ట్ అత్యవసరమని స్పష్టం చేశారు.ఈ నెల 16వ తేదీ నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బీసీ యాక్ట్‌పై చట్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిమాండ్‌ను ప్రభుత్వం పట్టించుకోకపోతే రాబోయే రోజుల్లో ఆందోళన కార్యక్రమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, కర్రె లచ్చన్న, వేముల అశోక్, రామగిరి రాజన్న చారి, చంద్రగిరి చంద్రమౌళి, పరిష శ్రీనివాస్, ఆరెందుల రాజేశం, కంపరి వేణుగోపాల్, మురళి శేఖర్, అంకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## వాసవీ ఎక్సలెన్సీ అవార్డ్ అందుకున్న సర్పంచ్ సుష్మా

**జన్నారం,మార్చ్7(ప్రజాజ్యోతి)**

జన్నారం మండలంలోని పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్ వాసవీ ఎక్సలెన్సీ అవార్డ్ అందుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎస్.వి.ఎమ్ గ్రాండ్ హోటల్ లో శుక్రవారం జరిగిన వాసవీ క్లబ్ సికింద్రాబాద్ కపుల్స్ సమావేశంలో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సిద్ధ వెంకట సూర్య ప్రకాష్ రావు చేతుల మీదుగా అత్యధిక మెజారిటీతో గెలుపొందిన పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్ అవార్డు అందుకున్నారు.అవార్డు అందుకున్న పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్ ను జిల్లా ఆర్యవైశ్య సంఘము, మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సికింద్రాబాద్ కపుల్స్ అధ్యక్షుడు గోలి రమేష్ సెక్రటరీ వినోద్ పసునూరి ట్రెజరర్ రవి కొండూరి తదితరులు పాల్గొన్నారు



# మైనార్టీ ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది





**మంచిర్యాల, 7, మార్చి ( ప్రజా జ్యోతి ):**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ఉన్న మైనార్టీలకు అండగా ఉంటుందని, అనేక సంక్షేమ పథకాలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుదుతున్నదని రాష్ట్ర గనుల కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో 50 లక్షల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు కార్మిక మరియు మైనింగ్ శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి అలాగే మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి శు క్రవారం రాత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మైనారిటీ వర్గాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ముస్లింలు సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మంత్రి అలాగే జిల్లా కలెక్టర్, దసరా కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. మంత్రి అనంతరం చెన్నూర్ పట్టణంలోని ముస్లిం మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి హాజరైన మంత్రి, రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతో షాలతో ఉండాలని, ఆ అల్లా ఆశీస్సులు అందరిపైనా ఉండాలని మంత్రి వివేక్ వెంకటస్వామి ఆకాంక్షించారు.

# నిరుద్యోగాన్ని అంతం చేయడంలో ప్రభుత్వాలు విఫలం: ఏఐవైఎఫ్

**ఆసిఫాబాద్ టౌన్ మార్చి 7 ప్రజా జ్యోతి**

వాంకిడి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి మాట్లాడారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగంలో కొత్త ఉద్యోగ ప్రకటనలు తగ్గడం, ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కోల్పోవడం వల్ల నిరుద్యోగ సమస్య మరింత పెరుగుతోందన్నారు. ఉద్యోగ నియామక ప్రక్రియలు వేగవంతం చేసి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, రాబోయే బడ్జెట్‌లో యువజన రంగానికి అధిక నిధులు కేటాయించాలని



కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు కొదురుపాక మహేష్, వర్కోల్ రాకేష్, పిప్పిరి వెంకటేష్, ఇటాన్కర్ తిరుపతి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు విరాళం

**జన్నారం,మార్చి 07 (ప్రజాజ్యోతి)**

జన్నారం మండలంలోని రెండ్లగూడ గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణం కోసం నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు రితీష్ రాథోడ్ రూ.30,300 (ముప్పై వేల మూడు వందలు) విరాళంగా అందజేశారు. ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలని బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్ కోరారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంధ్యవేణి పవన్, బెడద గోపాల్, సంతోష్, లక్ష్మణ్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



## మంచిర్యాలలో శుభ్రత కార్యక్రమం.. ప్రజల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ లక్ష్యం



మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

**మంచిర్యాల, 7, మార్చి (ప్రజాజ్యోతి):**

ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరికీ ఆరోగ్య భద్రత కల్పించడమే ముఖ్య ఉద్దేశమని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక” కార్యక్రమంలో భాగంగా శనివారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో “మంచిర్యాల శుభ్రత -- ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత” కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పాల్గొని కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్ కట్టకొమ్ము గుడిసెలు ప్రాంతం, 16వ డివిజన్ ముల్కల్లా, 53వ డివిజన్ జాఫర్ నగర్ ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసు కున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య--మహేష్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జన్నారం ఎస్.ఐ అనూష బదిలీ

**జన్నారం,మార్చ్7(ప్రజాజ్యోతి)**



జన్నారం ఎస్.ఐ గా విధులు నిర్వహిస్తున్న గొల్లపెల్లి అనూష రామగుండం విఆర్ కు బదిలీ అయినట్లు రామగుండం కమీషనరేట్ నుండి శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని అన్నారు. జన్నారం నూతన ఎస్.ఐ గా ఎవరు వస్తారో అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**- రాష్ట్ర కార్మిక, ఉపాధి మరియు గనుల శాఖ మంత్రి జీ. వివేక్ వెంకటస్వామి**

**మంచిర్యాల, 7, మార్చి ( ప్రజా జ్యోతి ):**

ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని రాబోయే సంవత్సరాల్లో 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర కార్మిక, ఉపాధి మరియు గనుల శాఖ మంత్రి జీ. వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రభుత్వం పరిశ్రమల ప్రతినిధులు, పెట్టుబడిదారులు, ఇతర భాగస్వాములతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తున్న దని అన్నారు. హైదరాబాద్‌లో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) శనివారం నిర్వహించిన వార్షిక సమావేశంలో మంత్రి ముఖ్య అతిథి పాల్గొని మాట్లాడారు.. కొత్త పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతను సిద్ధం చేయడానికి ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. ఆధునిక పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ అందించేందుకు ఉపాధి శాఖ ఆధ్వర్యంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీలు) ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. భవిష్యత్ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలపై సీఐఐతో కూడా చర్చలు జరిపినట్లు మంత్రి తెలిపారు.తెలంగాణలో పెట్టుబడులు స్థిరంగా పెరుగుతున్నాయని, త్వరలోనే అనేక కొత్త పరిశ్రమలు రాష్ట్రంలో స్థాపించబడనున్నాయని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో భవిష్యత్ పరిశ్రమల అవసరాలను తీర్చగల నైపుణ్యంతో కూడిన మానవ వనరులను సిద్ధం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పరిశ్రమల మారుతున్న అవసరాలకు అనుగుణంగా కొత్త శిక్షణ కోర్సులను కూడా ప్రవేశపెడుతున్నామని వివరించారు.




పెట్టుబడులను ఆకర్షించడంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మాత్రమే కాకుండా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కూడా సమానంగా ముఖ్యమని మంత్రి స్పష్టం చేశారు. పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తున్నప్పటికీ, పరిశ్రమలు కూడా నిబంధనలు, ప్రమాణాలను స్వచ్ఛందంగా పాటించాల్సిన బాధ్యత ఉందని, పరిశ్రమలు భద్రతా మార్గదర్శకాలు మరియు చట్టబద్ధ నిబంధనలను కచ్చితంగా పాటించాలని మంత్రి కోరారు. భారత ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం లు నిర్దేశించిన మార్గదర్శకాలను పరిశ్రమలు తప్పనిసరిగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల అమల్లోకి వచ్చిన కొత్త కార్మిక చట్టాలను పరిశ్రమలు తప్పనిసరిగా పాటించాల్సిందిగా సూచించారు. భద్రతా ప్రమాణాలు, చట్టబద్ధ నిబంధనలు పాటించడానికి అయ్యే వ్యయం తక్కువే అయినప్పటికీ, నిర్లక్ష్యం వల్ల కలిగే నష్టాలు చాలా ఎక్కువగా ఉంటాయని ఆయన హెచ్చరించారు.

ఈ సందర్భంగా మాజీ కేంద్ర మంత్రి కాకా వెంకట స్వామి చేసిన సేవలను మంత్రి స్మరించారు. ప్రైవేట్ రంగ ఉద్యోగులకు పెన్షన్ పథకం ప్రవేశపెట్టాలని ఆయన అప్పట్లో ప్రతిపాదించినప్పుడు పరిశ్రమల నుంచి కొంత వ్యతిరేకత ఎదురైనా, నేడు అది కార్మికులకు ఎంతో ప్రయోజనకరమైన సామాజిక భద్రతా పథకంగా నిలిచిందని తెలిపారు.రాష్ట్రంలో స్థిరమైన పారిశ్రామికాభివృద్ధి, కార్మికుల సంక్షేమం కోసం పరిశ్రమలు ప్రభుత్వంతో కలిసి పనిచేసి చట్టబద్ధ నిబంధనలను పూర్తిగా పాటించాలని మంత్రి పిలుపునిచ్చారు

# డ్రగ్స్ రహిత తెలంగాణే లక్ష్యం...

**- పిల్లల భద్రతే ప్రథమ ప్రాధాన్యం**

**- డ్రగ్స్ నిర్మూలనకు పోలీసుల కృషి**

**- మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్**

**మంచిర్యాల, 7, మార్చి (ప్రజా జ్యోతి):**

మంచిర్యాల జిల్లా నీల్వాయి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమం, అవగాహన పెంపొందించేందుకు శనివారం పలు కార్యక్రమాలను నిర్వహించారు. "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై యువత, విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని వేమనపల్లి మండలం మంగెనపల్లి క్రాస్ రోడ్ వద్ద ఉన్న ఆశ్రమ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై యువత, స్థానిక ప్రజలకు మత్తు పదార్థాల నివారణపై సూచనలు అందించారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టి యువతను రక్షించడం పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, ప్రతి విద్యార్థి మంచి భవిష్యత్తు కోసం కష్టపడి చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలను అన్ని వసతులతో ఏర్పాటు చేసినప్పటికీ కొంతమంది విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలై క్రమశిక్షణ కోల్పోయి తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల్లో చదువుతో పాటు శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ పెరగాలంటే క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. క్రీడలపై ఆసక్తి పెంచుకుంటే చెడు అలవాట్లకు దూరంగా ఉండగలరని అన్నారు. వేమనపల్లి ప్రాంతంలో నాటు సారా తయారీ అధికంగా జరుగుతుండటంతో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని, కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. పోలీస్ శాఖ తరఫున ఎన్నిసార్లు దాడులు చేసి సారా స్థావరాలను ధ్వంసం చేసినప్పటికీ ప్రజల్లో చైతన్యం వచ్చినప్పుడే దీనిని పూర్తిగా నిర్మూలించగలమన్నారు. డ్రగ్స్ రహిత తెలంగాణ సాధించేందుకు ప్రజలు, యువత, ప్రజా ప్రతినిధులు పోలీసులతో కలిసి పని చేయాలని కోరారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని నిర్వహించి అవసరమైన వారికి చికిత్సలు అందించడంతో పాటు కళ్లజోడులను పంపిణీ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలకు ఉచితంగా చీరలను అందజేశారు. ఈ నెల14, నుంచి ప్రారంభ మయ్యే పదో తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఎగ్జామ్ ప్యాడ్లు, కంపాస్ బాక్సులను పంపిణీ చేశారు. అలాగే "ఎరైవ్ ఎ లైవ్" కార్యక్రమంలో భాగంగా ట్రాక్టర్, ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. డ్రైవర్ల కంటి చూపును మెరుగుపరచడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.నీల్వాయి పోలీస్ శాఖ ప్రజల సంక్షేమం, భద్రత, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తా మని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూర్ రూరల్ సీఐ కృష్ణ, నీల్వాయి ఎస్సై జగదీశ్వర్ రెడ్డి, నీల్వాయి పోలీస్ సిబ్బంది, వేమనపల్లి మండల సర్పంచులు, స్థానిక ప్రజలు, యువత, ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండు సంవత్సరాల ఎన్నికల కాలపరిమితి ముగిసినందున అన్ని కార్మిక సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలి

**- సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర జనరల్ సెక్రటరీ తుమ్మల రాజిరెడ్డి**

**మంచిర్యాల, 7,మార్చి (ప్రజా జ్యోతి)**

సింగరేణిలో గుర్తింపు పొందిన కార్మిక సంఘానికి ఉన్న రెండు సంవత్సరాల ఎన్నికల కాలపరిమితి ముగిసిన నేపథ్యంలో సింగరేణిలోని అన్ని కార్మిక సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర జనరల్ సెక్రటరీ తుమ్మల రాజిరెడ్డి డిమాండ్ చేశారు.సీఐటీయూ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా గనుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం కార్మికుల చేత మూడు షిఫ్టుల్లో సంతకాల సేకరణ చేపట్టారు. అనంతరం కార్మికుల సహకారంతో ఐకే--1ఏ, ఐకే ఓసీపీ మేనేజర్ కోటయ్యకు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా తుమ్మల రాజిరెడ్డి మాట్లాడుతూ, కోల్ కట్టర్ సపోర్ట్ మెన్‌లకు నాణ్యమైన



బిట్లు అందించాలని, రీకండిషన్ డ్రిల్ రాడ్స్ రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. షార్ట్ ఫైర్‌కు సంబంధించి రెగ్యులేషన్ ప్రకారం మూడు నెలలకు ఒకసారి కేబుల్ ఇవ్వాలని అన్నారు. అలాగే మైన్ ఆవరణలో చర్మరోగాలతో ఉన్న కుక్కలను వెంటనే అక్కడి నుంచి తరలించాలని కోరారు.ఆర్ఎల్‌సీ నిర్వహించిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల రెండేళ్ల కాలపరిమితి ముగిసినందున అన్ని కార్మిక సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.కార్మికులు ఏ యాక్టింగ్‌లో పనిచేసినా వారి జీతపు చిట్టీల్లో 'సి--4'గా చూపించడం వల్ల ప్రమోషన్లలో గందరగోళం ఏర్పడుతోందన్నారు. అందువల్ల ఏ యాక్టింగ్ పనిచేస్తే ఆ యాక్టింగ్‌కు సంబంధించిన కేటగిరినే జీతపు చిట్టీల్లో చూపించాలని కోరారు.అలాగే కాలం చెల్లిన ఎస్‌డిఎల్ యంత్రాలను తొలగించి వాటి స్థానంలో కొత్త యంత్రాలను ఏర్పాటు చేసి కార్మికుల పనిభారాన్ని తగ్గించాలని, సులభ్ కాంప్లెక్స్‌కు వెళ్లేందుకు సరైన దారి ఏర్పాటు చేయాలని, మైన్ ఆవరణలో తగిన లైటింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. ట్రామర్లకు సరైన రెస్ట్‌రూమ్ ఏర్పాటు చేసి అందులో లాకర్లు కల్పించాలని కూడా ఆయన సూచించారు.ఈ కార్యక్రమం లో పిట్ సెక్రటరీ ఎన్. వెంకటరెడ్డి, బ్రాంచ్ నాయకులు కిషన్ రెడ్డి, నవీన్, ప్రశాంత్, కృష్ణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజ ఐకమత్యానికి దోహదం: శ్యామ్ నాయక్

**శనైశ్వర విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న కాంగ్రెస్ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్**

**ఆసిఫాబాద్ టౌన్ మార్చ్ 7 ప్రజా జ్యోతి**

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఆలయంలో శనైశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక నాయకురాలు సిద్ధం శెట్టి సుహాసిని ప్రత్యేక ఆహ్వానం మేరకు కార్యక్రమానికి విచ్చేసిన శ్యామ్ నాయక్ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమాలు, పూర్ణాహుతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం శనైశ్వర స్వామివారిని దర్శించుకుని నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు



ప్రజలకు మానసిక ప్రశాంతతను కలిగించడమే కాకుండా సమాజంలో ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఆలయాల అభివృద్ధి మరియు ధార్మిక కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



**- బీఆర్ఎస్‌కు బిగ్ షాక్**

**మంచిర్యాల, 7,మార్చి, (ప్రజాజ్యోతి):**

కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై చెన్నూరు నియోజకవర్గం లోని నారాయణపురం గ్రామ పంచాయతీకి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నారాయణపురం గ్రామానికి చెందిన శ్రావణ్ రెడ్డి ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ సంతు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఉప సర్పంచ్ మధు, వార్డు సభ్యులు నిట్టూరి సురేష్, శేఖర్‌తో పాటు సుమారు 40 మంది కార్యకర్తలు కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిని మంత్రి అభినందిస్తూ, ప్రజా సేవలో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్న సూర్య నారాయణ తో పాటు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలతో ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం కలిసి కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీలో జరిగిన ఈ చేరికలతో ఆ ప్రాంతంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని స్థానిక నాయకులు తెలిపారు.



# కార్మిక కాలనీల సమస్యలపై శ్రీరాంపూర్ జీఎంకు 7 వ డివిజన్ కార్పొరేటర్ వినతి



**మంచిర్యాల, 7, మార్చి (ప్రజా జ్యోతి):**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్‌కు సంబంధించిన వివిధ సమస్యలపై శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్‌ను కార్పొరేటర్ వేల్పుల రవీందర్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు చిలుముల రాయమల్లు, పోట్లచర్ల రాములు కూడా ఇందులో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ రవీందర్ మాట్లాడుతూ, శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే--8 కాలనీ, శ్రీరాంపూర్ కాలనీ క్వార్టర్లలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, కార్మిక కాలనీలకు గోదావరి నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. అలాగే ఆర్కే--8 కాలనీ, శ్రీరాంపూర్ కాలనీలలో పిల్లలు మరియు మహిళలను దృష్టిలో ఉంచుకొని ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు.

సింగరేణి కాలనీలో ఎన్నో సంవత్సరాలుగా నివాసముంటున్న కృష్ణమూర్తి నగర్, సాయిబాబా టెంపుల్ ప్రాంతంలోని ఇండ్లకు పట్టాలు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. అదే విధంగా మహిళలను దృష్టిలో ఉంచుకొని వారసంత ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయించాలని, ప్రధాన కూడలిలో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కాలనీలలో చాలా సంవత్సరాల క్రితం నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థ శిథిలావస్థకు చేరుకుందని, నూతన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే శానిటేషన్ సిబ్బంది కొరతను దృష్టిలో ఉంచుకొని సిబ్బందిని పెంచి కాలనీలలో శుభ్రత మెరుగు పర్చాలని కోరినట్లుతెలిపారు.

# ఆత్మ ఆధ్వర్యంలో డిమాండ్ ఉన్న పంటలపై అవగాహన.



**జన్నారం,మార్చ్7(ప్రజాజ్యోతి)**

జన్నారం మండల కేంద్రంలోని పొనకల్ రైతు వేదికలో శనివారం రోజున ఆత్మ ఆధ్వర్యంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ద్వారా మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్న కొత్త పంటల రకాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ ,రిసోర్స్ పర్సన్ రైతులకు వివిధ పంటల రకాల సాగు విధానాలపై వివరించారు. ప్రస్తుతం మార్కెట్లో అధిక డిమాండ్ ఉన్న వరి రకాలైన జే జి ఎల్ 27356,ఆర్ ఎన్ ఆర్ 31479, కె ఎన్ ఎం 7715 వంటి రకాలు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చీడపీడలను తట్టుకొని అధిక దిగుబడి ఇస్తాయని కావున రైతులు ఈ రకాల సాగును ప్రోత్సహించాలని సూచించారు. మొక్కజొన్న పంటలో అధిక దిగుబడి సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మండలంలోని చింతగూడ రైతు వేదికలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ మల్యాల త్రిసంధ్య, రైతులు పాల్గొన్నారు